


# ఆకాంక్ష

తెలుగు డైలీ దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను

Web Site : akankshanews.com

: akankshanewsdaily@gmail.com

ఆకాంక్ష డైలీ దినపత్రిక

స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

ఎడిటర్ : పెనగోండ సతీష్, సెల్ : 8333818121

చిఫ్ ఎడిటర్ దాట్ల జెమ్స్‌రెడ్డి సెల్ : 9059188532

ప్రచురణ : తెలంగాణ | ఆదివారం 04-5 - 2025 | సంపుటి :1 | సంచిక :147 | పేజీలు : 8 | వెల : 5-00



## మానవాళి మనుగడకు

# ఉగ్రవాదం ప్రమాదకరం

- దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం
- దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం
- మరోఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ
- అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియాసమావేశం

" మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు "



న్యూఢిల్లీ,మే3(**ఆకాంక్ష న్యూస్**) మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోడీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు

మిగతా 2లో

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

- అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు
- పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే
- యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన



2లో

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

- సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి
- హిమాయత్ నగర్‌లో బియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి



2లో

# రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

- తెలంగాణలో రహదారుల విస్తరణకు కృషి
- రేపు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి గడ్కరీ రాక
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,మే3):(**ఆకాంక్ష న్యూస్**) రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణకు రానున్నారు. 5,416 కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం,

# ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్

**వరుసగా రెండోసారి ఎన్నిక..మోడీ అభినందన**





సిడ్నీ,మే3(**ఆకాంక్ష న్యూస్**) ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్ వరుసగా రెండోసారి విజయం సాధించారు. ప్రతినిధుల సభలోని 150 స్థానాలకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు క్రమంలో అధికార లేబర్ పార్టీ ఇప్పటికే 86 స్థానాల్లో విజయం సాధించి.. మెజార్టీ మార్కు (76) దాటేసింది. శనివారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో ఆల్బనీస్ నేతృత్వంలోని లేబర్ పార్టీ గెలుపొందింది. దీంతో 2004 తర్వాత వరుసగా అధికారంలోకి వచ్చిన తొలి ప్రధానిగా ఆయన రికార్డు సృష్టించారు. మరో మూడేళ్లపాటు పదవిలో

- మిగతా 2లో పేజిలో

# తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు



పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరిక

2లో

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



- కులగణన అంతా తప్పుల తడక వ్యవహారం
- మండిపడ్డ ఎంపి డికె అరుణ

2లో

ఆకాంక్ష

ఆదివారం 04
మే 2025

## రేషన్‌కార్డు దారులకు శుభవార్త

అమరావతి,మే3: ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ పక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ పక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో కేవైసీనీ చేసుకునేందుకు గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు- రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ పక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రేషన్ డీలర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. కానీ ఈకేవైసీ చేసేందుకు కొందరు రేషన్ డీలర్లు డబ్బులు డిమాండ్ చేసినట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూన్ 30 లోపు ఈ కేవైసీని దగ్గరలోని రేషన్ డీలర్ల వద్ద లేదా ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

హైదరాబాద్,మే3 తెలంగాణలో వాతావరణం ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతున్నాయి. ఉదయం ఎండగా ఉంటూ.. సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక ప్రకటనచేసింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు ముంచెత్త నున్నట్లుపేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు- వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

హైదరాబాద్,మే3: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

మహబూబ్‌నగర్,మే3 కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ..ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు.

ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమి-టె-షన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు- కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటు-ంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటు-గా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

# మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

(మొదటి పేజి (తరువాయి)



అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు.ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు-ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్య్రం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ -ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం.. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

హైదరాబాద్,మే3 ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు- అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు.

# రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

(మొదటి పేజి (తరువాయి)

శంకుస్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. నితిన్ గడ్కారీ అదిలాబాద్ , హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయీ హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని, రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు ఖర్చు ఎందుకని ఆనాడు కొందరు విమర్శించారని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ- కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చుపెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్- శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్లు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, అన్ని



రాష్ట్రాలరాజధానులను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నది. ఈ నిర్మాణం వెనుక ఉన్న ముఖ్యమైన అంశం తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ. 2014 వరకు రాష్ట్రంలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉన్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ విస్తరణ తెలంగాణలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారుల అనుసంధానానికి తోడ్పడిందని అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ప్రయాణానికి సంబంధించిన దూరం తగ్గించబడుతుంది. దీనితో పాటు-, హైదరాబాద్-విజయవాడ మధ్య జాతీయ రహదారికి 6 లేన్‌ల నిర్మాణం కూడా జరుగుతుందని ఆయన చెప్పారు.

# అమరావతి అభివృద్ధితో ఎపికి మహర్దశ

(మొదటి పేజి (తరువాయి)

తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతి పునః ప్రారంభంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ లో ప్రధాని ఇలా రాసుకొచ్చారు.. అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర, సోదరీ మణుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది.. ఇది ఆంధప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని చెప్పుకొచ్చారు. నాకు మంచి మిత్రుడు, ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శనికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు.

ఇక, ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. కాగా, ప్రజల సహ కారంతో, కేంద్రం మద్దతుతో పక్కా ప్రణా ళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీ-గా రాజధాని అమరావతిని నిర్మిస్తాం అని హామీ ఇచ్చారు.

# ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్

కొనసాగనున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నేత పీటర్ డట్టన్ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు. తాము సరిగ్గా రాణించలేదని, ఫలితాల్లో ఈ విషయం స్పష్టమైందని చెప్పారు. ద్రవ్యోల్బణం, ఇంధన విధానాలు, ఇళ్ల కొరత, వడ్డీ రేట్లలో పెరుగుదల వంటి సమస్యలే ప్రధాన అంశాలుగా ఎన్నికలు సాగాయి. ఓటింగ్ అనంతరం.. ఆల్బనీస్ సర్కారే మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందనే అంచనాలు వెలువడ్డాయి. 2022 నుంచి ప్రధానిగా ఉన్న ఆయన.. మరో మూడేళ్లపాటు- ఆ పదవిలో కొనసాగనున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత సమయంలో.. ఆస్ట్రేలియన్లు ఆశావాదం, దృఢ సంకల్పాన్ని ఎంచుకున్నారని తన విజయ ప్రసంగంలో ఆల్బనీస్ తెలిపారు. వరుసగా రెండోసారి ఎన్నికైన ఆల్బనీస్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ తీర్పు మీ నాయకత్వంపై ప్రజల విశ్వాసాన్ని సూచిస్తోందన్నారు. ఇండో-పసిఫిక్‌లో శాంతి, స్థిరత్వం కోసం మన ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లేలా కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నానని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# అయ్యో పాపం...ఆయన అమాయకుడేనాట...

- మనం చేసిన ఘనకార్యం మంచిదని మీడియాపై ఆంక్షలా...
- డిఎంహెచ్ఓపై బూతు పురాణం చేసినప్పుడు లేని తప్పు... రాసినప్పుడు వచ్చిందా...
- అనుమతులు లేకుండా స్కానింగ్ మిషన్ నిర్వహించడం తప్పు కాదా...
- డిఎంహెచ్ఓపై దాడికి ప్రయత్నించి పంచనామా కాపీ చింపింది ఎవరు...
- అన్యాయాలను రాసే జర్నలిస్టులకు బెదిరింపులా...ఇదెక్కడి పాలనా... ఇదేం పాలన...





తెలంగాణ బ్యూరో (ఆకాంక్ష న్యూస్) :

పంచదార తినడానికి తియ్యగా ఉంటుంది... కానీ అది పైత్య రోగికి చేదుగా అనిపిస్తుంది... కానీ ఆ చేదు పైత్య ప్రభావం వల్ల వచ్చిందనే విషయం గమనించరు.. ఇప్పుడు ఈ సామెత పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగిన ఘటనకు అద్దం పట్టే విధంగా కనిపిస్తుందనీ చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు... ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగిన ఘటనకు రాజకీయాన్ని ముడిపెట్టి మహిళ అధికారినినీ అవమానపరిస్తే వారికి తప్పనిపించ లేదట. కానీ ఇదే విషయాన్ని వార్త రూపంలో రాసి తెలిపినందుకు తప్పనిపించిందట....ఇప్పుడు ఈ ఘటన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చర్చనియాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.... గోదావరిఖని స్వతంత్ర చౌక్ లోని శ్రీ మమత హాస్పిటల్ నిబంధనలు పాటించడం లేదని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులకు కొన్ని రోజుల క్రిందట పెద్దపల్లి డిఎంహెచ్ఓ అన్నప్రసన్న కుమారి భారీ జరిమానా విధించారు. అయితే ఇదే క్రమంలో హాస్పిటల్ లో ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరిద్ధంగా స్కానింగ్ మిషన్ నిర్వహిస్తున్నారని పిర్యాదు రావడంతో ఇదే విషయాన్ని ఉన్నతధికారుల దృష్టికి తీసుకవెళ్లారు. అనంతరం మొదట ఓ అధికారిని విచారణకు పంపించి వచ్చిన పిర్యాదు నిజమేనా కదా అనే విషయాన్ని ధ్రువీకరించిన అనంతరం పూర్తి వివరాలను ఉన్నతధికారులకు తెలియజేసి వారి ఆదేశాల మేరకు అస్పత్రిని తనిఖీ చేయడానికి స్థానిక అధికారులతో కలసి వచ్చారు.అయితే మొదట జిల్లా అధికారిని అన్నప్రసన్న కుమారి వచ్చిన సమయంలో తమ హాస్పిటల్ లో ఎటువంటి స్కానింగ్ మిషన్ లేదని, మేము ఉపయోగించడం లేదని దుబాయించే ప్రయత్నం చేశారు. దీంతో అప్పటికే పూర్తి వివరాలతో వచ్చిన డిఎంహెచ్ఓ స్కానింగ్ మిషన్ ఆసుపత్రిలో ఉందని దానిని చూపించాలని వైద్యులకు తెలిపారు. అయిన అస్పత్రిలో ఉన్న డాక్టర్ నాగిరెడ్డి ఎంత చెప్పిన వినకుండా వాదించడం మొదలుపెట్టారు. అంతటితో ఆగకుండా గుట్టుగా జరిగే ఆసుపత్రి విషయాన్ని బట్టబయలు చేసుకున్నాడు. కొంత మంది ఐఎంఏ సభ్యులతో పాటు రాజకీయ నాయకులకు సమాచారాన్ని అందించారు. అయితే అప్పటికే ఆసుపత్రి రిసెప్షన్ లో ఉన్న ఓ యువకుడిని స్కానింగ్ మిషన్ ఏ గదిలో ఉందో చూపించాలని ఒత్తిడి తేవడంతో చూపిస్తానని చెప్పి సదరు ఉద్యోగి ఒక జిల్లా మహిళా అధికారిని పట్టుకొని కనీస మానవత్వం, మర్యాద లేకుండా బాత్రూంలోకి తిప్పాడు. అంతటితో ఆగకుండా చీకటి రూములన్ని చూపిస్తూ వచ్చాడు. ఎంత చెప్పినా వినకుండా మహిళా అధికారి పట్ల ఇష్టానుసారంగా సదరు ఉద్యోగి వ్యవహరించడంతో ఉద్యోగి తీరుపై డిఎంహెచ్ఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఈ విషయాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడానికి డాక్టర్ నాగిరెడ్డి తన మెదడుకు పదును పెట్టి విశ్వ ప్రయత్నాలు మొదలుపెట్టారు. లేనిది ఉన్నట్లు ఉన్నది లేనట్లు అభూత కల్పన చూపించే ప్రయత్నం చేశాడు. అంతటితో ఆగకుండా తనకున్న రాజకీయ పలుకుబడిని ఆసరాగా తీసుకుని రాయలేని చెప్పలేని బూతు పురాణాలను మొదలు పెట్టాడు. జిల్లా డీఎంహెచ్ఓ మహిళా అధికారి అనే విషయాన్ని మరిచి ప్రవర్తించిన తీరు వివాదాస్పదంగానే మారింది.అంతటితో ఆగకుండా తన వాళ్ళను చూసుకొని రెచ్చిపోయి వేసేయండి అంటూ హుక్కుమ్ జారీ చేసాడు. దీనికి తోడు మరో వైద్యులు ఆయన రామగుండం ప్రజలకు ఒక్క జవాబుదారిగా ఉండే వ్యక్తి ఆగ్రహంతో వైద్యాధికారిని డిఎంహెచ్ఓపై నిప్పులు చేరిగాడు. తన నోటి మాటలకు పని చెప్పాడు. అసలు తన హస్పటల్ కే సక్కగా అనుమతులు లేవు కానీ పక్క హాస్పిటల్ కోసం కొట్లాడడానికి వచ్చాడట.. ఇది విని రామగుండం ప్రజలు ముక్కున వేలేకొని నవ్వుకుంటున్నారు. నీ అంతు చూస్తా నిన్ను చంపేస్తా... ఇవేనా మీరు మాట్లాడాల్సిన మాటలు... రామగుండం నియోజకవర్గం ప్రజలకు ఏం సంకేతాలు ఇస్తున్నారు... ఏం సమాధానాలు చెప్తారు... ఇక వీరందరికీ తోడు మరో వివాదాస్పద డాక్టర్ పైగా ఆయన మొదటి నుంచి వివాదాస్పదమే... ఇలా ఒక్కరిని చూసి మరొకరు ఒక్కొక్కరుగా ఏకధాటిగా డిఎంహెచ్ఓపై మూకుమూడిగా దాడి మొదలుపెట్టారు. వీరందరికీ ఖద్దర్ చోక్క తోడవడంతో ఇక వీరి ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయింది. ఇగ ఖాద్దర్ చొక్కా నాయకుడు చేసిన హంగామా అంత ఇంత కాదు... మా ముఖ్య ప్రజా ప్రతినిధి ఫోన్ చేస్తే నువ్వు ఎత్తకుండా పక్కకు పెడతావా... నీకు ఎంత పొగరు... నీ అంతు చూస్తా... నిన్ను ఇక్కడి నుండి ఇప్పుడే బదిలీ చేపిస్తా... నేను అంటే ఏంటో నీకు చూపిస్తా...ఇవేనా మహిళ అధికారితో మాట్లాడాల్సిన మాటలు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అసలు సదురు ఖాద్దర్ చొక్కా నాయకుడికి ఏం అర్హత ఉందని ఒక జిల్లా అధికారిని బదిలీ చేయిస్తా అని బెదిరిస్తాడు... కేవలం కార్పొరేటర్ గా కూడా రామగుండం ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసించని వ్యక్తి ప్రజా ప్రతినిధి అని పేరు చెప్పి బెదిరిస్తే అది చెల్లుబాటు అవుతుందా..? సొంత వార్డులలో కూడా ప్రజాభిప్రాయన లేని వ్యక్తి నేడు జిల్లా అధికారిని బెదిరించే స్థాయి ఎక్కడిదని పలువురు ప్రశ్నిస్తున్నారు..

మనం చేసిన ఘనకార్యం మంచిదని మీడియాపై ఆంక్షలా...నిబంధనలు పాటించరు.. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తారు... అయినా వీరిపై అధికారులు చర్యలు తీసుకోవద్దట... వీరిని ఏమనద్దట... ఇది ఖాద్దర్ ఖద్దర్ చొక్కా ముసుకు వేసుకున్న నాయకుడు చెప్పే మాటలు... అనగనగా ఒక అడివిలో ఒక పెద్ద వృక్షముండేది. ఆ వృక్షంలో చాలా పిట్టలు, పక్షులు గూళ్ళు కట్టుకుని సంతోషంగా వుండేవి. వృక్షం వాటికి గాలి, చలి, యెండా తగలకుండా కాపాడేది.ఒక రోజు ఆకాశమంతా మబ్బు కాసి హెూరున వర్షం కురిసింది. అడివంతా తడిసిపోయింది. వృక్షం పక్కనే ఆడుకుంటున్న కొన్ని కోతులు వానలో తదిచి గడ గడ వణుకుతున్నయి. వాటిని చూసిన పక్షులు నవ్వుతూ వాటితో వెటకారంగా మాట్లాడేయి. మేము ఇంత చిన్నగా ఉన్నా మా ముక్కులతో గడ్డి, చితుకులు సమకూర్చుకుని గూళ్ళు కట్టుకున్నాము, మీకు రెండు కాళ్ళు, చేతులున్నా మీరు ఇళ్ళు కట్టుకోలేదని ఎగతాళి చేసాయి.మూరు?లైన కోతులకు చాలా కోపమొచ్చింది. అవి గబగబా చెట్టునెక్కి ఆ పక్షుల గూళ్ళను ధ్వంసం చేసాయి. ఆకులను కొమ్మలను విరిచేసి ఛల్లా ఛెదురు చేసాయి. గూళ్ళల్లోని గుడ్లు పగిలిపోయాయి. పక్షుల పిల్లలు భయంతో యేడుపునందుకున్నాయి. అంతా నాశనం చేసి కోతులు వెళ్ళిపోయాయి. రూపుమాపైపోయిన గూళ్ళు, చెట్టు, వాటితో పగిలిపోయిన వాటి గుడ్లను చూసి, అయ్యో అనుకున్నాయి. పక్షులన్ని. అనవసరంగా మనకు సంబంధంలేని విషయంలో తలదూర్చామని పశ్చాతాప పడ్డాయి. ఈ కథ ఓ ఖాద్దర్ చుక్క నాయకుడి సరిగ్గా సరిపోతుంది.. రేపటి కాలంలో సదురు నాయకుడికి కూడా ఇలాంటి పరిస్థితి వస్తుందనీ పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

**డిఎంహెచ్ఓపై బూతు పురాణం చేసినప్పుడు లేని తప్పు రాసినప్పుడు వచ్చిందా...**

ఆసుపత్రిని తనిఖీ చేయడానికి వచ్చిన డిఎంహెచ్ఓపై బూతు పురాణం చేసినప్పుడు లేని తప్పు విలేకరులు రాస్తే వచ్చిందా... డాక్టర్ అనే మర్యాద మరిచి అసభ్య పదజాలంతో దూషించినప్పుడు మీకు ఇవేమీ గుర్తు రాలేదా.. ప్రైవేట్ ఆస్పత్రులు నడుపుతున్నారా... లేక ఆసుపత్రుల పేరుతో రాజకీయ కార్యాలయాలు నడుపుతున్నారా... అని పలువురు ప్రశ్నిస్తున్నారు.. మీ ఆసుపత్రులు ఎటువంటి అనుమతి లేకుండా స్కానింగ్ మిషన్ ఉందని తెలిసినప్పుడు దానికి రాజకీయ ముడి పెట్టాల్సిన అవసరం మీకేముంది... ఎందుకు రాజకీయ నాయకులను పిలిపించి వాగ్వాదానికి దిగారు అనే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు డిమాండ్ చేస్తున్నారు... ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకొని రాజకీయానికి అడ్డుకట్ట వేసి వైద్యానికి పెద్దపీఠ వేస్తూ జరిగిన ఘటనను సరిదిద్దుకోవాలని పలువురు కోరుతున్నారు.



## రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి


హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయీ హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని, రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు ఖర్చు ఎందుకని ఆనాడు కొందరు విమర్శించారని అన్నారు.మోడీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చుపెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్- శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్లు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## శాన్వి ఫ్యామిలీలో నాణ్యత గుట్టురట్టు...

**నాణ్యతలేని ఆహార పదార్థాలను గుర్తించి భారీ జరిమానా...**











గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్ ) : శాన్వి ఫ్యామిలీ రెస్టారెంట్ లో తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో దీనిపై అధికారులకు ఫిర్యాదు రావడంతో వెంటనే రామగుండం నగరపాలక సంస్థ ప్రజా ఆరోగ్య విభాగం అధికారులు వివిధ చోట్ల తనిఖీలను నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే గోదావరిఖని ఎన్టీపీసీలోని శాన్వి ఫ్యామిలీ రెస్టారెంట్లో ఎటువంటి నాణ్యత ప్రమాణాలను పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ 10 వేల రూపాయల జరిమానాలను విధించారు. దీంతోపాటు నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్న ఒక కిరాణా దుకాణా వానికి 2వేల రూపాయలు జరిమానాన్ని విధించారు. ఈ తనిఖీలలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీ, కేసు ఎందుకు పెట్టాల్సి వచ్చిందో మాజీ ఎమ్మెల్యే చందర్ తెలుసుకోవాలి...




గోదావరిఖని, (ఆకాంక్ష న్యూస్) : అంతర్గం తహసిల్దార్ పై ఎందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాల్సి వచ్చిందో తెలుసుకోకుండా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడడం సరికాదని మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం అన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ తో కలిసి ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతూ.. అంతర్గం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మూర్మూర్ గ్రామ సభకు వచ్చిన సందర్భంగా తహసీల్దార్ కు తన భార్య సమస్యను చూడమని తెలిపిన సందర్భంలో తాను ఒక పటేల్ అన్న అహంకారంతో దళిత మహిళ అయిన తన భార్యపై ఇష్టమచ్చిన రీతిలో మాట్లాడడం మూలంగానే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాల్సి వచ్చిందని రాజలింగం తెలిపారు. అది తెలుసుకోకుండా పాలన గాడి తప్పిందని, అధికారులపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారనీ అనడం సమంజసం కాదన్నారు. మమత హాస్పిటల్ విషయంలో కూడా డీఎంహెచ్ ఓ, అధికారిని హాస్పిటల్ లో ఉండే దళిత సిబ్బందిని కాలర్ పట్టి ఈడ్చుకుంటూ వెళ్ళడంతో ఒక అధికారి తన పని సక్రమంగా చేయాలీ కానీ ఇలాంటి దౌర్జన్యం చేయడం సరికాదని రామగుండం ఎమ్మెల్యే అనడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జాఫర్ జమానా అంటూ ఏవేవో పిచ్చికూతలు కూస్తున్నారని రామగుండంలో అలాంటిది ఏమి జరగడం లేదని హితవు పలికారు. దళితులపై అహంకార పూరితంగా మాట్లాడిన అధికారి చర్యలను సమర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడ్డి తిరుపతి గౌడ్, క్యాంపెల్లి సంతోష్, ఓల్లపు స్వామి,గజ్జెల నాగరాజు, బాణాల రాములు,సంది అక్షయ్,దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## సహాయం చేయడం వల్ల కలిగే ఆనందం మరే పనిలో కనిపించదు- మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ**



రామగిరి(ఆకాంక్ష న్యూస్) : అర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-2 లో పని చేస్తున్న కోరండ్ల లింగా రెడ్డి లత దంపతుల వివా హ దినోత్సవాన్ని పురస్క రించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుం బానికి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి హాజరై మాట్లాడుతూ మేము చేస్తున్న ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ప్రతికల ద్వారా చూసి స్పందించడం జరిగిందన్నారు. వీరి కుటుంబ పరిస్థితిని చిట్టంపల్లి మహేష్ ద్వారా లయన్స్ క్లబ్ టీంకి చెప్పగానే స్పందించి సహాయం చేసిన కోరండ్ల లత లింగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సహాయం చేయడం వల్ల కలిగే ఆనందం మరే పనిలో కనిపించదు కాబట్టి ప్రతి ఒక్కరు తోచినంత సహాయం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మొల్మురి శ్రీనివాస్, కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్,చిట్టంపల్లి మహేష్,కొట్టే స్వామి,కంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం చేసింది కులగణన కాదు.. కేవలం కుల సర్వే

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో(ఆకాంక్ష న్యూస్) : కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టనున్నట్లు కొద్ది రోజుల క్రితం ప్రకటించిన విషయం తెలిసిందే. జనాభ లెక్కలతో పాటు కులగణన కూడా చేస్తామని వెల్లడిం చింది. అయితే కేంద్రం కులగణన చేపట్టడం కాంగ్రెస్ పార్టీ ఘనతే అని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. తెలంగాణలో చేపట్టిన కులగణన సర్వేని మోడల్‌గా తీసుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలు అంటున్నారు. తాజాగా ఈ విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు.తెలంగాణ ప్రభుత్వం చేసింది కులగణన కాదు.. కేవలం కుల సర్వే అని ఆయన అన్నారు. ఆ కులసర్వే కూడా తూతూ మంత్రంగా చేశారని ఎద్దేవా చేశారు. ముస్లింలను బిసిలలో కలపడం రాజ్యాంగా విరుద్ధమని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో మొదటిసారి కులగణన జరగబోతోంది. సమగ్రమైన బిసి కులగణన చేపట్టబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కులగణనే జరగలేదు.. అలాంటప్పుడు రోల్‌మోడల్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. తెలంగాణలో కులగణన జరిగితే చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

## ఏఐటియుసి ఒత్తిడి వల్ల డిపెండెంట్ లకు ఉద్యోగ ఉత్తర్వులు అందించిన రాష్ట్ర ప్రభుత్వం...

**ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్.**



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : సింగరేణి యాజమాన్యంపై గుర్తింపు సంఘం ఏఐటియుసి చేసిన ఒత్తిడి మూలంగా మెడికల్ ఇన్వాల్యుడేషన్ అయిన కార్మికుల డిపెండెంట్లకు 35 సంవత్సరాలు దాటిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉత్తర్వులు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి లో 35 సంవత్సరాలు దాటిన డిపెండెంట్ లు అర్హత కోల్పోతున్న నేపథ్యంలో గత ప్రభుత్వమే దీనిని అమలు చేస్తామని హామీ ఇస్తూ ప్రకటన చేసిందని అయితే కారణాలు ఏమైనా ఆ ప్రభుత్వం దీన్ని అమలు చేయలేదని ఆయన పేర్కొన్నారు. వారసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎట్టి పరిస్థితులలో దీనిని అమలు చేయించాలని గుర్తింపు సంఘంగా యాజమాన్యంపై తీవ్ర ఒత్తిడి పెంచామని ఈ నేపథ్యంలో గత ఆరు నెలల క్రితమే 35 సంవత్సరాలు దాటిన వారికి కూడా ఉద్యోగాలు ఇస్తామని సర్క్యులర్ జారీ చేసినప్పటికీని యాజమాన్యం వారికి ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వలేదని ఆయన తెలిపారు. దీనిని వెంటనే అమలు చేయాలని లేనట్లయితే 40 సంవత్సరాల వయసు దాటిన డిపెండెంట్లు వారి సర్వీస్ కోల్పోతున్నారని యాజమాన్యం దృష్టికి ఏఐటియుసి తీసుకెళ్ళడం తో వెంటనే ఆఫీస్ ఆర్డర్లు ఇవ్వాలని యాజమాన్యం నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు.యాజమాన్యం, ప్రభుత్వ పెద్దలతో ఈ ఆర్డర్లు ఇప్పించాలనే ఆలోచనతో ఆలస్యం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గుర్తింపు సంఘం ఒత్తిడి మూలంగా మరియు కార్మికుల నుండి వస్తున్న నిరసనను యాజమాన్యానికి తెలపడంతో ఉద్యోగ ఆఫీస్ ఆర్డర్లు శుక్రవారం రోజున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మాత్యులు బట్టి మల్లు విక్రమార్క చేతుల మీదుగా సంబంధిత డిపెండెంట్లకు ఆఫీస్ ఆర్డర్లు హైదరాబాదులో ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. మార్చి 7న జరిగిన సిఅండ్ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో జరిగిన ఒప్పందం మేరకు సింగరేణిలో పనిచేయుచున్న ప్రతి ఉద్యోగికి సొంత ఇంటి పథకం అలాగే అలవెన్స్ ల పైన పడే టాక్సు్ను కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే చెల్లించాలని కోరడం జరిగిందని ఆయన అన్నారు. సింగరేణి యాజమాన్యం వీటిని అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తానని బట్టి విక్రమార్క పేర్కొన్నారని, సాధ్యమైనంత తొందరగా ఈ పథకాలు అమలు చేయడం ద్వారా కార్మికులకు న్యాయం జరిగినట్లుగా ఏఐటియుసి భావిస్తుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో ఈ పథకాల అమలుకై ఏఐటియుసి సీరియస్ గా చిత్తశుద్ధితో పనిచేస్తుందని,కనుక గని కార్మికులు ఏఐటియుసి కృషిని గుర్తించాలని ఆయన కోరారు.

## మే ౨౦న సార్వత్రిక సమ్మె లో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలి...

**సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు...**



గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) : మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా బొగ్గు గనులను అమ్మకానికి పెట్టిందని బొగ్గు పరిశ్రమను సజీవంగా సమాధి చేస్తుందని సింగరేణిలో కొత్త బావులకు అనుమతించకుండా కట్టడి చేస్తు బొగ్గుకు రేటును పెంచుకోకుండా అడ్డుపడుతుందని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా గోదావరిఖని హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో జరిగిన సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక సమావేశంలో హెచ్ ఎం ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఐ ఎఫ్ టీ యు.రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, టీ ఎస్ యు ఎస్.రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య,ఏ ఐ ఎఫ్ టీ యు.రాష్ట్ర అధ్యక్షులు జి రాములు,టి ఎన్ టి యు సి.రాష్ట్ర నాయకులు ఏడుకొండలు పాల్గొని మాట్లాడుతూ...అంబానీ,ఆదాని లాంటి మోడీ మిత్రులకు దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తుందని ఇందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చిందని విమర్శించారు. బొగ్గు పరిశ్రమ రక్షణ కోసం సింగరేణి బొగ్గు గనులను కాపాడుకునేందుకు మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో సింగరేణి గని కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు.10 కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పరిశ్రమల రక్షణకోసం,ఉద్యోగ భద్రతకోసం, అసంఘటిత రంగ కార్మికులకు నెలకు 26వేల రూపాయల వేతనం చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 20న జరుగు సార్వత్రిక సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.సమ్మె పిలుపులో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక భాగస్వామిగా ఉందని మే 20న సార్వత్రిక సమ్మెలో పాల్గొనాల్సిన అవసరం సింగరేణి కార్మికులకు ఉందని గుర్తు చేశారు.సార్వత్రిక సమ్మెలో పిలుపులో ఏఐటియుసి, ఐఎన్టీయూసీలు భాగస్వాములుగా ఉన్నందున సింగరేణిగని కార్మికులను భాగస్వాములను చేసేందుకు సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి,ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీలు ముందుకు రావాలని అన్నికార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెను విజయవంతం చేసేందుకు పూనుకోవాలనివారు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు జక్కుల నారాయణ,ఈ నరేష్,సారయ్య, ఎం రాయమల్లు, కుమారస్వామి,ఐ రాజేశం,జి మల్లేశం, ప్రసాద్ రెడ్డి,ఎస్ రవీందర్,రాజిరెడ్డి. పాల్గొన్నారు.

## తెలంగాణలో ఓ వైపు భారీఎండలు..

### దంచికొడుతున్నవర్షాలు

**హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వడగండ్లతో కూడిన భారీ వర్షం**

**వర్షం కురిసిన ప్రాంతాల్లో తీవ్రంగా ట్రాఫిక్ జామ్**



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :
తెలంగాణలో ఓ వైపు ఎండలు దంచికొడుతున్నాయి. అదే సమయంలో మరికొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. దాంతో రాష్ట్రంలో భిన్న వాతావరణం ఏర్పడుతున్నది. పొద్దంతా ఎండలు దంచికొడుతుండగా.. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయి వర్షం కురుస్తున్నది. మరో రాబోయే రెండురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పులు ఉండవని.. ఆ తర్వాత గరిష్ఠ ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుతాయని వాతావరణశాఖ తెలిపింది. అదే సమయంలో రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.కాగా నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం భారీగా వర్షం కురిసింది. ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టిసి క్రాస్ రోడ్, బాగ్ లింగంపల్లి, రామ్ నగర్, విద్యానగర్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, ప్యారడైజ్, నాగారం,నాచారం, చంగిచ్చరల, ఉప్పల్ ,తార్నాక,ప్రాంతాల్లో వర్షం నాగోల్ ఎల్ బి నగర్ తదితర ప్రాంతాలో భారీగా వర్షం కురిసింది. నగరంలోని పలు ప్రాంతాలు మేఘావృతమై ఉన్నాయి. ఈదురుగాలులు బలంగా వీస్తున్నాయి. వర్షం కురిసిన ప్రాంతాల్లో తీవ్రంగా ట్రాఫిక్ జామ్ అయింది.ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదిలాబాద్,
, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ వానలు కొనసాగుతాయంటూ పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసిందని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది.

# స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదిలిపెట్టం : మంత్రి సీతక్క



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదిలిపెట్టమని మంత్రి సీతక్క హెచ్చరించారు. మహబూబాబాద్ బత్తులపల్లి లో సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. గొర్రెల పంపిణీ స్కీమ్ లో డబ్బులు తీసుకున్నవారి నుంచి ముక్కు పిండి వసూలు చేస్తామని సూచించారు. గొర్రెల పథకాన్ని వినూత్నంగా అమలు చేస్తామని సీతక్క హామి ఇచ్చారు.

# సింధు జలాలను మళ్లించే ఏ నిర్మాణమైనా పేల్చేస్తాం..

## - పాక్ మంత్రి వార్నింగ్



న్యూడిల్లీ(ఆకాంక్ష న్యూస్) : సింధు జలాలపై పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధు ఒప్పందం ప్రకారం పాక్ కు సంబంధించిన వాటా జలాలను మళ్లీంచేందుకు భారత్ చేపట్టే ఏ నిర్మాణమైనా ధ్వంసం చేస్తామని అన్నారు. జమ్ముకాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రవాద దాడి జరిగిన కొన్ని గంటల తర్వాత, పాకిస్తాన్ వ్యవసాయ భూమిలో 80శాతంకు నీటిని అందించే సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మంత్రి.. వరుసగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు.ఓ ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ జలాలను మళ్లించడం తీవ్రంగా పరిగణించబడుతుందని పునరుద్ఘాటించారు. నీటిని మళ్లించడం కోసం సింధు నది పరీవాహక ప్రాంతంలో భారత్ ఆనకట్టలు నిర్మించడానికి ముందుకు వస్తే.. పాకిస్తాన్

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి ఫుట్ బాల్ ప్రోత్సాహక అవార్డు




హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :
అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య (ఎఐఎఫ్ఎఫ్) వార్షిక అవార్డుల దినోత్సవం 02.05.2025 న భువనేశ్వర్ లో జరిగింది. 2024-25 సంవత్సరానికి గాను తెలంగాణలోని హైదరాబాద్ లో ఫుట్ బాల్ ను ప్రోత్సహించడంలో, ప్రోత్సహించడంలో విశేష కృషి, సహకారం అందించినందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణను అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) ఏఐఎఫ్ఎఫ్ వార్షిక అవార్డుల దినోత్సవం సందర్భంగా సత్కరించింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనిబాలా దేవి ఐఎఫ్ఎస్ ఈ అవార్డును అందుకున్నారు.ఏఐఎఫ్ ఎఫ్ వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఏఐఎఫ్ ఎఫ్ అధ్యక్షుడు కల్యాణ్ చౌబే, ఒడిశా గౌరవ ఉపముఖ్యమంత్రి కనక్ వర్ధన్ సింగ్ దేవ్, ఒడియా భాషా సాహిత్యం, సాంస్కృతిక శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, ఐఏఎస్, ఒడిశా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి భాస్కర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఐఏఎస్, ఒడిశా ప్రభుత్వ క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర సభ్యులు అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సోనీ బాలాదేవి, ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ తెలంగాణ ఫుట్ బాల్ కు దక్కిన గౌరవం, రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని పెంపొందించడానికి తెలంగాణ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఏఐఎఫ్ఎఫ్ కు తెలంగాణ ప్రభుత్వం తరపున వీసీ అండ్ ఎండీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కృతజ్ఞతలు తెలియజేశారు.

# యాదగిరీశుని రోజు వారీ ఆదాయం రూ. 33,24,451/-

యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) :
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఒక రోజు శనివారం ఆదాయం 33 లక్షల 24 వేల 451 రూపాయలు గా ఉందని దేవస్థానం ఒక ప్రకటన లో తెలిపింది.

శ్రీ స్వామి వారికి శనివారం 1900 మందిభక్తులు తలనీలాలు సమర్పించారు.



| | |
|---|---|
| కళ్యాణ కట్ట | 95,000/- |
| ప్రధాన బుకింగ్. | 1,80,000/- |
| కైంకర్యములు | 2,801/- |
| సుప్రభాతం. | 14,300/- |
| బ్రేక్ దర్శనం. | 2,55,300/- |
| వ్రతాలు | 2,04,000/- |
| వాహన పూజలు | 8,200/- |
| %ఎక్రూ% దర్శనం | 4,05,000/- |
| ,ప్రచారశాఖ | 18,000/- |
| పాతగుట్ట | 33,560/- |
| కొండపైకి వాహన ప్రవేశం | 4,15,500/- |
| యాదఋషి నిలయం | 1,20,290/- |
| సువర్ణ పుష్పార్చన | 53,400/- |
| శివాలయం | 7,600/- |
| శాశ్వత పూజలు. | 10,000/- |
| పుష్కరిణ | 1,550 /- |
| ప్రసాదవిక్రయం | 13,00,620/- |
| లాకర్స్ | 200/- |
| అన్నదానం | 139,130/- |
| లీజెస్ | 60,000/- . |

# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

- **ఉప్పల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**
- **ప్రజల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పకుండా మెడలు వంచి తీరుతాం**
- **బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్**




హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :
ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంను నిరసిస్తూ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు.హైదరాబాద్ నుంచి యాదాద్రి, వరంగల్ మార్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉప్పల్ సమీపంలో ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ (ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్) నిర్మాణాన్ని ప్రారంభించింది.కానీ ఈ ప్రాజెక్టు పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం సహాయనిరాకరణ కారణంగా తీవ్ర జాప్యం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం నితిన్ గడ్కరీ స్వయంగా మంజూరు చేసిన ప్రాజెక్టు ఇది. అంతే కాకుండా, గడ్కరీ స్వయంగా వచ్చి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు కూడా ఇదే నాన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఉప్పల్ అభివృద్ధికి రూ. 600 కోట్లు కేటాయించారు. కేంద్రం రూ. 600 కోట్లు ఇవ్వగా, జీహెచ్ఎంసీకి అవసరమైన స్ట్రీట్ లైట్స్, వాటర్ లైన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరేళ్లు ఆలస్యం చేసింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ సహాయనిరాకరణకు ఉదాహరణ.ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం అనుమతులు ఇచ్చే సమయంలో, భూసేకరణను 6 నెలల లోపు పూర్తి చేయాలని షరతుతో శంకుస్థాపన జరిగింది.కానీ అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పలు రంగాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించారు కరెంట్ స్తంభాలు తొలగించడంలో జాప్యం సీవరేజ్ లైన్లు తొలగించడంలో అలసత్వంవాటర్ పైపులైన్ల విషయంలో నిర్లక్ష్యంనష్టపరిహారం చెల్లింపులో జాప్యం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ ఈ పనులకు సహకరించలేదు.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మొద్దునిద్ర వహిస్తూ ఉప్పల్ జంక్షన్ అభివృద్ధిలో జాప్యం చేస్తోందని విమర్శించారు.. గతంలో మంత్రి కేటీఆర్‌ను నిలదీసిన తర్వాతే ఉప్పల్‌లో కొన్ని స్తంభాలు, ఇతర కట్టడాలు తొలగించబడ్డాయి.మే 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హైదరాబాద్ వస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఒత్తిడి తెచ్చి, ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చి, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను వెంటనే పూర్తిచేయాల్సిన అవసరం ఉంది. ఉప్పల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించబడింది.ప్రజల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పకుండా మెడలు వంచి తీరుతామన్నారు.

# జాతీయ బిసి సంక్షేమ సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గడ్డమీది అనురాధ గౌడ్



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : జాతీయ బిసి సంక్షేమ సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గడ్డమీది అనురాధ గౌడ్ నియమితులయ్యారు ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గడ్డమీద సుజాతకు బీసీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రానంబ్ అందజేశారు. అనురాధ గౌడ్ తెలంగాణ గౌడ సంఘం మహిళా అధ్యక్షురాలుగా గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు గత 40 సంవత్సరాలుగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో క్రియాశీలక కార్యకర్తగా రాణిస్తు తనకంటూ గుర్తిం పొందారు.

మహిళలకోశం ఆమె చేస్తున్న సే గుర్తించి ఆమెను జాతీయ బిసి సంక్షేమ సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగినది. బిసి మహిళలకు ఉపాధి అవకాశాలు, రాజకీ యంగా మహిళా హక్కుల కోసం తన్యవంత పోరాటం చేస్తానని అనురాధ గౌడ్ తెలిపారు . తనమీదగల నమ్మకతో తనకు ఈ పదవిఉని అప్పగించినందులకు ఆర్. కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# సూసైడ్ బాంబ్ ఇవ్వండి.. పాక్‌పై యుద్ధానికి వెళ్తా : కర్ణాటక మంత్రి



బెంగళూర్(ఆకాంక్ష న్యూస్) :
పెహల్‌గామ్ ఉగ్రదాడితో పొరుగు దేశం పాకిస్థాన్‌పై భారతీయులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దాడికి ప్రతీ కారం తీర్చుకోవాలంటూ కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకు చెందిన ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతు న్నాయి. ఆత్మాహుతికి బాంబు ఇస్తే పాక్‌పై పోరాటానికి తాను సిద్ధమేనని ఆయన వ్యాఖ్యానించారు. కర్ణాటక గృహ నిర్మాణ, మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి బీజే జమీర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. పాకిస్థాన్ ఎప్పటికీ భారత్‌కు శత్రుదేశమే అని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనకు అనుమతిస్తే పాక్‌తో యుద్ధానికి వెళ్లడానికి తాను సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించారు. 'మేం భారతీయులం, మేం హిందుస్థానీయులం. పాకిస్థాన్ మాతో ఎప్పుడూ సంబంధాలు పెట్టుకోలేదు. పాక్ ఎప్పటికీ భారత్‌కు శత్రుదేశమే. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తే.. ఆ దేశంపై యుద్ధాన్ని ప్రారంభించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ఆత్మాహుతికి నాకొక బాంబు ఇవ్వండి. దాన్ని నా శరీరానికి అమర్చుకుని పాక్‌వెళ్లి వారిపై దాడి చేస్తాను' అని మంత్రి అన్నారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

## సంపాదకీయం

# మద్య నియంత్రణతోనే నేరాలకు ఆడ్డుకట్ట!-

భారీగా మద్యం అమ్మకాలు సాగాలన్నదే ప్రభుత్వాల లక్ష్యంగా ఉంది. మద్యంతో ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రభుత్వాలు గమనించడం లేదు. మద్యం ఆదాయంతో కిలో రూపయి బియ్యం, పెన్షన్లు ఇవ్వడానికి, ఉచి పథకాలకు ప్రభుత్వాలు అలవాటు పడ్డాయి. అందుకే మద్యనిషేధాన్ని అమలు చేయడం లేదు. తాగి చచ్చినా ఫర్వాలేదు... మద్యం అమ్మకాలు సాగాలి.. ఆదాయం పెరగాలన్న ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఇందుకు భిన్నంగా లేవు. నిజానికి ఉచిత పథకాలు ఆపితే మద్యం అమ్మకాల వైపుచూడాల్సి రాదు. తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలపై అదుపు లేకుండా పోతోంది. మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయ వనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది.విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అకృత్యాల కట్టడికి ఏం చేయాలన్నది చర్చించాలి. మహిళలపై లైంగిక నేరాలు, అత్యాచారాలకు పాల్పడు తున్న వారిలో మద్యం మత్తులో ఉన్నవారెందరన్నది గణాంకాలు తీయాలి. అలాగే ఎక్కడపడితే అక్కడ మద్యం లభిస్తోంది. దీనికి తోడు గంజాయి లభ్యత కూడా పెరిగింది. చెడు సావాసాలతో మత్తులో మునిగి నేరాలకు పాల్పడుతున్నారు. దీనికంతటకీ నిరుద్యోగం, పనులు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఇవన్నీ అరికట్టేందుకు ఏం చూయాలో ఆలోచించి ముందుకు కదిలితేనే నేరాలను అరికట్టగలం. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడుతోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చినప్పుడు నాటి సిఎం జగన్ హామీ ఇచ్చి డొల్ల కంపెనీల బ్రాండ్లతో వేలకోట్లు సంపాదించారు. మద్యం కుంభకోణంపై ఇప్పుడు సిట్ విచారణ సాగుతోంది. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. పార్టీ ఏదైనా.. కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు.అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగు తున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. ఏదైనా అరాచక సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్నపిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. పోలీసలు దర్యాప్తుల్లో ఇదే తేలుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్చనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోక పోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యా చార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి.

# పాక్‌పై భారత్ మరో ఆర్థిక దాడి

### దిగుమతులపై పూర్తి నిషేధం విధింపు



న్యూఢిల్లీ,మే3 దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని, పాకిస్థాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత ప్రభుత్వం పాక్ దిగుమతులపై నిషేధం విధించింది. ఈ నిషేధం విదేశీ వాణిజ్య విధానం 2023లో భాగంగా కొత్త నిబంధనగా చేర్చబడింది. దీనిలో భాగంగా, పాకిస్థాన్ నుంచి ఉత్పత్తులు దిగుమతి చేసుకునే లైసెన్సులను రద్దు చేయడం, ఎలాంటి సరుకుల ప్రవేశానికి అనుమతి ఇవ్వకపోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ నిషేధంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. భారత ప్రభుత్వం ఈ చర్యను అంతర్జాతీయ వేదికలపై కూడా న్యాయబద్ధంగా నిలబెట్టే ప్రయత్నం చేయనుంది. ఉగ్రవాదంపై పోరులో ఇది ఒకటని తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ సంబంధాలు మరింత దిగజారాయి. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం పాకిస్థాన్ నుంచి అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించింది. జాతీయ భద్రత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిషేధం వెంటనే అమలులోకి వచ్చింది. రవాణాలో ఉన్న వస్తువులతో సహా పాకిస్థాన్ నుంచి వచ్చే లేదా ఆ దేశం నుంచి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులపై వర్తిస్తుంది. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో లేదా అక్కడి నుంచి ఎగుమతి చేయబడిన అన్ని వస్తువుల దిగుమతి లేదా రవాణా అన్నీ కూడా వెంటనే నిషేధించబడతాయి. ఈ నిషేధానికి మినహాయింపు కోసం భారత ప్రభుత్వం ముందస్తు అనుమతి అవసరమని వాణిజ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది.

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న భాతర్ ఇలా మరో గట్టి షాకిచ్చింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. భారత్-పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ-వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక, 2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి దాయాది నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దాయాది నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.

పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ఎ÷-లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యుయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై నిషేధం విధించడంతో పాక్‌లో ఆయా రంగాల పరిశ్రమలు కుదేలయ్యే అవకాశం ఉంది. మరోవైపు, పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే.

# పెరుగుతున్న నిత్యావసర ధరలు

### చోద్యం చూస్తున్న ప్రభుత్వాలు

న్యూఢిల్లీ,మే3 అడ్డూ అదుపు లేకుండా పెరుగుతన్న నిత్యావసరాల ధరలు సామాన్య,మధ్య తరగతి ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ఉప్పు, పప్పు, నూనె, పెట్రోల్.. ఇలా అన్నింటి ధరలు అందనంతగా పెరిగిపోతున్నాయి. వీటికి తోడు మందుల ధరలు కూడా సైలెంట్‌గా పెంచేశారు.

ఇప్పుడు సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు. వ్యాపారులు కూడా సమయం చూసి ధరలు పెంచేస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ధరలు దాడి చేస్తున్నాయి. పెట్రో ధరలతో అన్నిరకాల వస్తువుల ధరలు దాదాపు రెండింతలు అయ్యాయి. చాయ్ సింగిల్ కనీసం 15 రూపాయలుగా అమ్ముతున్నారు. మూడేళ్లలో నెలసరి ఇంటి ఖర్చులు ఏకంగా 5 వేలు దాటేశాయి. ఈ ధరాఘాతంతో బతకలేక సామాన్యులు బెంబేలెత్తి పోతున్నారు. ఈ ధరలకు తోడు కరెంటు బిల్లులు, పెట్రోల్ బాదుడు కూడా అదనంగా వచ్చి చేరింది. ప్రభుత్వాలు ధరలను అరికట్టే చర్యలకు పూనుకోవడం లేదు. ధరలు పెరగడం సహజం అన్న ధోరణిలో ఉన్నారు. తమకు అందుబాటులో ఉన్న పెట్రోల్, గ్యాస్, విద్యుత్ తదితర వస్తువులపై వడ్డింపులు వేస్తూనే ఉన్నారు. దీనికితోడు జిఎస్టీ వడ్డింపులు శరాఘతంగా మారాయి. సామాన్యులు బతకడం దుర్లభంగా మారింది. ధరల పెరుగుదలను తలచుకుంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇంటి ఖర్చు సగటున నెలకు రూ.5వేలకు పైగా పెరిగింది. ప్రతి ఒక్కరిపైనా ఏటా 5 నుంచి 10 శాతం పెంపుతో అదనపు భారం తప్పదు. పంటలు దెబ్బతిని గ్రామాల్లో ఉపాధి కరవైంది. అటు పనుల్లేక, ఇటు ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పుల ధరల్లో పెరుగుదల అధికంగా ఉంది. కరోనా సమయంలో ధరలు భారీగానే పెరిగినా తర్వాత కాస్త నెమ్మదించాయి. కొంతకాలంగా నిలకడగా సాగుతున్నాయి. గతంలో 3 నెలలకు రూ.333 ఉండే రీఛార్జ్.. ఇప్పుడు రూ.666కు చేరింది. దీనికి తోడు వై-ఫై రూపంలో నెలకు రూ.500 వరకు అదనపు భారం తప్పట్లేదు. కేబుల్ టీవీ ఖర్చు రూ.250 వరకు అదనం. ఒక్కో ఓటీటీ ఛానెల్‌కు సగటున రూ.500 చొప్పున నాలుగు తీసుకున్నా.. రూ.2 వేలు. అంటే నెలకు రూ.166 చొప్పున ఖర్చవుతుంది. ఒక్కో కుటుంబంపైనా మొబైల్, కేబుల్ బిల్లుల రూపంలోనే నెలకు రూ.2వేల వరకు అవుతోంది. వై-ఫై, ఓటీటీ తీసుకున్న కుటుంబాలకు నెలకు రూ.1,000 చొప్పున తప్పట్లేదు. 2019 మధ్యలో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.600 వరకు ఉంది. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.950అయింది. అప్పటితో పోలిస్తే రాయితీ కూడా తగ్గిపోయింది. రూ.15 చొప్పునే నామమాత్రంగా ఇస్తున్నారు. నెలకు ఒక సిలిండర్ లెక్కన చూస్తే.. ఒక్కో కుటుంబంపై రూ.372 చొప్పున భారం పడుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల గురించైతే చెప్పనక్కర్లేదు. చిరు వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులకు ద్విచక్రవాహనం భారమైపోయింది. నెలకు సగటున 25 లీటర్ల పెట్రోల్ లెక్కన చూసినా రూ.1,100 వరకు ఖర్చు పెరిగింది. 2019లో రూ.75లోపు ఉన్న పెట్రోల్ ధర.. ప్రస్తుతం రూ.121 వరకు చేరింది. లీటరుకు రూ.45కు పైగానే పెరిగింది. ఇంజిన్ ఆయిల్ ధర రూ.300 నుంచి రూ.500కు చేరింది. ఇప్పుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో మరింత ఎగిశాయి. బ్రాండెడ్ టీపొడి ధర గతంలో కిలో రూ.540 ఉండేది. ప్రస్తుతం రూ.780 చొప్పున విక్రయిస్తున్నారు. అల్లం, యాలకులు, తులసి, అశ్వగంధ వంటి ఉత్పత్తులతో తయారయ్యే ఒక సంస్థ టీ పొడి.. 2019లో రూ.380 ఉండేది. ప్రస్తుతం రూ.560కి చేరింది. లీటర్ పాల ధర గతంలో రూ.55 నుంచి రూ.58 మధ్య ఉండేది. ఇప్పుడు సగటున రూ.64 నుంచి రూ.68 వరకు ఉంది. నెలకు 30 లీటర్లకు రూ.300 అదనంగా ఖర్చవుతోంది. సబ్బులు, డిటర్జెంట్ ఉత్పత్తుల ధరలూ.. 30 శాతం వరకు పెరిగినట్లు అంచనా. వీటికి తోడు ఇంట్లో వాడే ఒంటి సబ్బులు,ఫేస్‌క్రీమ్, షాంపూ ధరలూ రెట్టింపయ్యాయి. పాత్రలు కడిగే సబ్బు ధర మూడేళ్ల కిందట రూ.45 ఉంటే ఇప్పుడు అది 51 శాతం పెరిగి.. రూ.68కి చేరింది. టూత్‌పేస్ట్ ధర 2019లో రూ.79 ఉంటే.. ఇప్పుడు రూ.96 రూపాయలకు పైగానే ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల వస్తువులపైనా ధరలు పెరిగాయి. ఉల్లిపాయల ధరలు 25కిలో దగ్గగ్గర స్థిరంగా ఉన్నాయి. అయితే ఇవన్నీ కూడా తగ్గింప ప్రయత్నాలు చేయడం లేదు.

# రైతును విస్మరించిన కాంగ్రెస్




## రోజు రూ.80కే రీఛార్జ్ ప్లాన్.. డేటాతోపాటు అన్ లిమిటెడ్ కాలింగ్

ఇటీవల కాలంలో టెలికాం కంపెనీల మధ్య పోటీ భారీగా పెరిగింది. కస్టమర్లను ఆకట్టుకునేందుకు ఆయా సంస్థలు అనేక ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా జియో సరికొత్త ప్లాన్ ప్రకటించింది. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.
రోజు రూ.80కే రీఛార్జ్ ప్లాన్..డేటాతోపాటు అన్ లిమిటెడ్ కాలింగ్ 895 జూశ్రీఖఅ 2025
ప్రస్తుత డిజిటల్ యుగంలో ఇంటర్ నెట్ మొబైల్ లేకుండా ఉన్న వారు చాలా తక్కువ అని చెప్పవచ్చు. గ్రామాల్లో సైతం అనేక మంది స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో మొబైల్ వినియోగదారులను ఆకట్టుకునేందుకు టెలికాం కంపెనీలు అనేక ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా జియో రూ.895 దీర్ఘకాలిక రీచార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది. అధిక విలువ, సౌకర్యవంతమైన ఉపయోగం, దీర్ఘకాలిక సేవలను



కలిగిన ఈ ప్లాన్ ద్వారా వినియోగదారులు ఏడాది పొడవునా నిరంతర కనెక్టివిటీని ఆస్వాదించవచ్చు.

# సిరీస్-1 గోల్డ్ బాండ్స్ రెడింప్షన్ తేదీ, ధర ఇవిగో.. ఎనిమిదేళ్లలో మూడింతల లాభం!



సావరిన్ గోల్డ్ బాండ్లలో పెట్టుబడి పెట్టిన వారికి, ముఖ్యంగా ఎనిమిదేళ్ల క్రితం ఈ పథకంలో చేరిన వారికి ఊహించని లాభాలు చేకూరనున్నాయి. 2017 మే నెలలో జారీ చేసిన సావరిన్ గోల్డ్ బాండ్ల సిరీస్ మెచ్యూరిటీకి చేరుకోవడంతో, ఆర్బీఐ వాటి రిడెంప్షన్ ధరను, తేదీని తాజాగా ప్రకటించింది. అప్పట్లో పెట్టుబడి పెట్టిన వారికి ప్రస్తుత బంగారం ధరల ప్రకారం దాదాపు మూడు రెట్ల రాబడి, అదనంగా వడ్డీ లభించనుంది. దేశంలో భౌతిక బంగారంపై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్బీఐ 2015 నవంబర్‌లో సావరిన్ గోల్డ్ బాండ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ బాండ్ల కాలపరిమితి 8 సంవత్సరాలు. ఇందులో భాగంగా, 2017 మే నెలలో 2017-18లో సిరీస్ 1 బాండ్లను ఆర్బీఐ జారీ చేసింది. ఆ సమయంలో 999 స్వచ్ఛత కలిగిన గ్రాము బంగారం ధరను రూ. 2,951గా నిర్ణయించారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన వారికి గ్రాముపై రూ. 50 తగ్గింపు కూడా లభించింది.

సిరీస్ 1 బాండ్ల మెచ్యూరిటీ తేదీ తాజాగా, ఈ బాండ్ల మెచ్యూరిటీ తేదీని 2025 మే 9గా ఆర్‌బీఐ ఖరారు చేసింది. అంతేకాకుండా, మెచ్యూరిటీ సమయంలో చెల్లించే ధరను గ్రాముకు రూ. 9,486గా నిర్ణయించినట్లు ప్రకటించింది. దీని ప్రకారం, అప్పట్లో సుమారు లక్ష రూపాయలు పెట్టుబడిగా పెట్టిన ఇన్వెస్టర్లు ఇప్పుడు దాదాపు రూ. 3 లక్షలు అందుకుంటారు. ఇది కేవలం అసలుపై వచ్చిన లాభం మాత్రమే. దీనికి అదనంగా, ఈ బాండ్లపై ఏటా 2.5 శాతం చొప్పున వడ్డీని కూడా ఆర్బీఐ చెల్లిస్తూ వస్తోంది. ఈ వడ్డీ మొత్తం కూడా మదుపర్లకు అదనపు ఆదాయంగా లభిస్తుంది.

మెచ్యూరిటీ తేదీకి ముందు వారం రోజుల సగటుతో ధర నిర్ణయం
సావరిన్ గోల్డ్ బాండ్ల రెడింప్షన్ ధరను నిర్ణయించడానికి ఒక నిర్దిష్ట ప్రక్రియను అనుసరిస్తారు. బాండ్ల మెచ్యూరిటీ తేదీకి ముందు వారంలో (ఈ సందర్భంలో ఏప్రిల్ 28 నుంచి మే 2 వరకు) 999 స్వచ్ఛత కలిగిన బంగారం ధరల సగటును పరిగణనలోకి తీసుకుంటారు. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ (ఐబీజేఏ) ప్రకటించిన అధికారిక ధరల ఆధారంగా ఈ సగటును లెక్కిస్తారు. ఈ పద్ధతిలోనే ప్రస్తుత విమోచన ధరను గ్రాముకు రూ. 9,486గా నిర్ణయించారు. ఇటీవల బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరిన తరుణంలో ఈ బాండ్ల మెచ్యూరిటీ రావడం మదుపర్లకు గొప్ప అవకాశంగా మారింది. విశేషమేమిటంటే, ఈ బాండ్ల మెచ్యూరిటీ ద్వారా పొందే మొత్తం లాభంపై ఎటువంటి మూలధన పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.

# ఇక అమెరికాలో మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే



న్యూఢిల్లీ: అమెరికా మార్కెట్లో ఇకపై మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే ఎక్కువగా దర్శనమివ్వనున్నాయి. ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే ఐఫోన్లలో అధిక వాటా భారత్ నుంచి దిగుమతి చేసుకోనున్నట్లు యాపిల్ సీఈఓ టిమ్‌కుక్ వెల్లడించారు. అమెరికాలో విక్రయించే అధిక శాతం ఐప్యాడ్, మ్యాక్, యాపిల్ వాచ్, ఎయిర్‌పాడ్స్‌ను వియత్నాం ప్లాంట్ల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇతర మార్కెట్లలో విక్రయించే ఐఫోన్లను మాత్రం చైనా నుంచి సమీకరించనున్నట్లు ఈ మార్చితో ముగిసిన రెండో త్రైమాసిక ఫలితాల విడుదల అనంతరం అనలిస్ట్ కాల్ కాన్ఫరెన్స్‌లో ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ సుంకాల అనిశ్చితి నేపథ్యంలో యాపిల్ ఈ నిర్ణయం తీసుకుంది. సుంకాలతో జూన్ క్వార్టర్‌లో 90 కోట్ల డాలర్ల (రూ.7,650 కోట్లు) మేర భారం పడవచ్చని కంపెనీ అంచనా వేసింది. యాపిల్ అక్టోబరు నుంచి తదుపరి సెప్టెంబరు వరకు ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తుంది.

# వైభవ్ విషయంలో ఫ్యాన్స్ కాస్త ఓపికగా ఉండాలి

## టీమ్ఇండియాకు ఆడాలని తొందరపెట్టవద్దు

## మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్



వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్?లో తాను ఆడిన మూడో మ్యాచ్?లోనే సెంచరీ బాది అందరి దృష్టి తన వైపునకు తిప్పుకున్నాడు. ఇటీవల గుజరాత్?తో జరిగిన మ్యాచ్?లో 35 బంతుల్లోనే శతకం బాది ఔరా అనిపించాడు. పర్ఫెక్ట్ టైమింగ్?తో కూడిన బ్యాటింగ్, క్రీజులో అతడి కాన్ఫిడెంట్ చూసి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఈ క్రమంలోనే టీమ్ఇండియా సీనియర్ జట్టు ఎంపిక చేయడంలో వైభవ్? పేరును పరిశీలించాలని డిమాండ్లు వినిపించాయి. అయితే ఈ వ్యవహారంపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించాడు. అతడి విషయంలో ఫ్యాన్స్ కాస్త ఓపికగా ఉండాలని అన్నాడు. అప్పుడే టీమ్ఇండియాకు ఆడాలని తొందరపెట్టవద్దని పేర్కొన్నాడు. ఇటీవల ఓ స్పోర్ట్స్ ఛానెల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వైభవ్ కెరీర్?పై గావస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడు టీమ్ఇండియాకు ఆడాలని కోరుకుంటున్నట్లు నెటిజన్లకు తన స్టైల్?లో అర్థం అయ్యేలా వివరించాడు. 'వైభవ్ విషయంలో మనమంతా కాస్త ఓపిగ్గా ఉండాలి. ఏ క్రీడలోనైనా కొత్తగా వచ్చిన ప్లేయర్? గురించి ప్రత్యర్థులకు ఎక్కువగా తెలియదు. అందుకే అతడు మరో సీజన్ ఆడడం ముఖ్యం. అప్పుడే కాస్త గుర్తింపు లభిస్తుంది. ఇక ఓ సీజన్?లో రాణించిన ప్లేయర్లపై ప్రత్యర్థులు వచ్చే సీజన్?లో ప్రత్యేక దృష్టి పెడతారు. వాళ్ల ఆటపై అవగాహన వస్తుంది. ఈ క్రమంలోనే ఆయా ప్లేయర్లకు ఓ వ్యూహంతో బంతులేస్తారు''ఓ సీజన్?లో రాణించిన ఆటగాళ్లు, నెక్స్ట్? సీజన్?లో విఫలమవడానికి ఇదే కారణం. అందుకే వైభవ్ ఇంకో సీజన్? ఆడాలి. వచ్చే సీజన్?లో దాదాపు అన్ని మ్యాచ్?లు ఆడే అవకాశం కూడా అతడికి ఉంటుంది. ఈ మధ్యలో దేశవాళీ క్రికెట్?లోనూ ఆడతాడు. అందుకే నెక్స్ట్ ఐపీఎల్ సీజన్ ముగిసేదాకా వేచి చూద్దాం' అని గావస్కర్ అన్నాడు. కాగా, ప్రస్తుత ఐపీఎల్?లో వైభవ్ ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్?లు ఆడాడు. ఇందులో 209.72 స్ట్రైక్ రేట్?తో 151 పరుగులు చేశాడు. ఇక గతేడాది జరిగిన మెగా వేలంలో వైభవ్?ను రాజస్థాన్ రాయల్స్ రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ సీజన్?లోనే ఐపీఎల్?లో అరంగేట్రం చేసిన అతిపిన్న వయస్కుడిగా రికార్డ్ కొట్టాడు.

# ఆసియా కప్ టోర్నీ నిర్వహణ ప్రశ్నార్థకం?

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి వల్ల భారత్-పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలపై ఎఫెక్ట్? పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది జరగాల్సిన 2025 ఆసియా కప్ టోర్నమెంట్?లో భారత్ పాల్గొనడంపై గందరగోళం నెలకొంది. ఒకవేళ భారత్ లేకపోతే టోర్నీకి ఆదరణే ఉండదు. స్పాన్సర్లు కూడా ఆసక్తి కనబర్చరు. అందుకే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టోర్నీ వాయిదా పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. 'ఆసియా కప్? సెప్టెంబర్?లో జరగనుంది. ఈసారి టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్ వద్దే ఉన్నాయి. కానీ, టోర్నీని యూఏఈ లేదా శ్రీలంక వేదికగా నిర్వహించే ఛాన్స్ ఉంది. షెడ్యూల్ కూడా ప్రకటించాల్సి ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఆసియా కప్ వాయిదా పడే అవకాశం ఉంది. భారత్- పాకిస్థాన్ మధ్య ఇప్పుడు సంబంధాలు సరిగ్గా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నీ నిర్వహించే అవకాశాలు చాలా తక్కువ' అని క్రికెట్ వర్గాలు తెలిపాయి. గతంలో ఎప్పుడూ లేనట్లుగా ఈసారి గ్రాండ్?గా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. టోర్నీలో 8 జట్లు టీ20 ఫార్మాట్?లో తలపడేలా ప్లాన్ చేశారు. కొత్తగా ఒమన్, హాంగ్ కాంగ్ ఆసియా కప్?లో ఆడనున్నాయి. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంగ్?కాంగ్ జట్లు పోటీ పడనున్నాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా



విభజించి మ్యాచ్?లు నిర్వహించేలా ప్లాన్ చేశారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ నిర్వహణే ప్రశ్నార్థకంగా మారింది. భారత సీనియర్ పురుషుల జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్?లో బంగ్లాతో మూడు వన్డే, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే బంగ్లాదేశ్ పర్యటనకు కూడా భారత్ వెళ్లే అవకాశం తక్కువేనని తెలుస్తోంది.

ఐసీసీ క్యాలెండర్ ఇయర్‌లో బంగ్లాదేశ్‌తో సిరీస్? ఆడేందుకు వీలు ఉంది. కానీ, ఇది కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు. భారత్‌కు సంబంధించిన రాష్ట్రాలపై ఆ దేశ నేత చేసిన కామెంట్స్? దీనికి కారణం' అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. కాగా, ఇరు దేశాల మధ్య భద్రతా కారణాల వల్ల గతంలోనే భారత్- పాక్ ద్వైపాక్షిక సిరీస్?లు రద్దయ్యాయి.

ఈ రెండు జట్లు ప్రస్తుతం ఐసీసీ టోర్నీ ల్లోనే తలపడుతున్నాయి. అయితే ఈ విషయం లోనూ ఐసీసీ దృష్టిపెట్టాలని రీసెంట్?గా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పేర్కొన్నారు. మరోవైపు పాక్?తో పూర్తిగా క్రికెట్ సంబంధాలు తెంచుకోవాలని పలువురు మాజీలు అభిప్రాయపడ్డారు.

# ఇంగ్లండ్ పర్యటనకు షమీ కష్టమే



షమీ పేలవ ప్రదర్శనపై ఆకాశ్ చోప్రా ఆందోళన
ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేసర్ మహమ్మద్ షమీ పేలవ ప్రదర్శనపై టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ సీజన్‌లో షమీ తీవ్రంగా నిరాశపర్చాడన్నాడు. షమీ వైఫల్యం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టులోని అతని స్థానంపై ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో మహమ్మద్ షమీ దారుణంగా విఫలమయ్యాడు. 3 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి 48 పరుగులు ఇచ్చాడు. దాంతో అతనికి మరో ఓవర్ ఇచ్చేం దుకు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ భయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 38 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించింది. రూ. 10 కోట్ల భారీ ధర పెట్టి షమీని కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నిరాశే ఎదురైంది. అతని వైఫల్యం జట్టు విజయవకాశాలు దెబ్బతీసింది. ఇప్పటి వరకు ఆడిన 9 మ్యాచ్‌ల్లో షమీ 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగులు సమర్పించుకున్న తొలి భారత పేసర్‌గా చెత్త రికార్డ్‌ను మూటగట్టుకున్నాడు. మహమ్మద్ షమీ ప్రదర్శనపై ఓ ఛానెల్‌లో మాట్లాడిన ఆకాశ్ చోప్రా.. అతను ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లడం కష్టమేనని అభిప్రాయపడ్డాడు. 'మహమ్మద్ షమీ ఐపీఎల్ ఫామ్ ఆందోళనకు గురి చేస్తోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో షమీ లేకపోవడంతో బుమ్రా ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. ఆ సిరీస్‌లో షమీ ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అంతా అనుకున్నారు. కానీ ప్రస్తుతం షమీ ఫామ్ చూస్తుంటే ఆందోళనగా ఉంది. షమీ బౌలింగ్‌లో పేస్ తగ్గింది. సరైన లెంగ్త్‌ల్లో బౌలింగ్ చేయడం లేదు. షమీ ప్రధాన బలమే పేస్. లైన్ అండ్ లెంగ్త్ బౌలింగ్. కానీ అతని బౌలింగ్‌లో నిలకడ లోపించింది. ఒకే ప్రదేశంలో బంతులు వేయలేకపోతున్నాడు. ఐపీఎల్ తర్వాత భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది.

ఆకాంక్ష

ఆదివారం 04 మే 2025

# మరోమారు జోడీ కట్టబోతున్న రష్మిక, విజయ్

ఆన్‌స్క్రీన్‌పై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన ఫ్యాన్స్ ఉంటారు. అలాంటి ఓ జోడీనే విజయ్ దేవరకొండ- రష్మికలదని చెప్పవచ్చు. వీరిద్దరూ కలిసి వెండితెరపై రెండుసార్లు సందడి చేశారు. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. దీని తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. ఈ చిత్రం కమర్షియల్‌గా హిట్ కాకపోయినప్పటికీ యూత్‌కు బాగా కనెక్ట్ అయింది. కెరీర్‌లో ఎన్ని సినిమాలు చేసినా ఈ చిత్రం వారికెంతో ప్రత్యేకమని గతంలో విజయ్, రష్మిక ఇద్దరూ వెల్లడించారు.ఇప్పుడు ఈ జోడీ మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా మైత్రీ మూవీస్ పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రి÷-లపై ఇవ్వడంతో ఆ వార్తలకు బలం చేకూరింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'కింగ్‌డమ్'తో బిజీగా ఉన్నారు. దీనితో పాటు ఆయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే నెల నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. ఇప్పుడీ చిత్రంలో విజయ్ సరసన రష్మిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై నిర్మాణసంస్థ ఓ పోస్ట్ పెట్టింది. వేచి చూద్దాం అని అర్థం వచ్చేలా ఉంది. దీనికి రష్మిక ఓకే..' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేశారు. దీంతో వీరిద్దరి జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే నిజమైతే ముచ్చటగా మూడోసారి ఈ జోడీని చూడొచ్చని సంబరపడుతున్నారు.



# చిరు సరసన మరోమారు నయనతార




అనిల్ రావిపూడి చిత్రం కోసం ప్రయత్నాలు చిరంజీవి, అనిల్ రావిపూడి కలయికలో వస్తున్న చిత్రంపై అనేకానేక ఊహాగానాలు వస్తున్నాయి. ఇందులో చిరుకు సరసన నయనతారను తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో చిత్రబృందం పడింది. ఇందులో చిరుకు జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్లు- ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, అందులో ఓ నాయిక పాత్ర కోసం నటి నయనతారను తీసుకునేందుకు చిత్ర వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు- జరిగితే ఇది చిరు – నయన్‌ల కాంబోలో హ్యాట్రిక్ సినిమా కానుంది. వీళ్లిద్దరూ గతంలో 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కలిసి సందడి చేశారు. ఇక ఈ చిత్రంలో మరో పాత్ర కోసం ఓ యువ నాయికను ఖరారు చేయనున్నారు. వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. చిరంజీవి దీంట్లో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు. హీరో వెంకటేశ్ ఓ ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.

# చిక్కుల్లో గాయకుడు సోనూ నిగమ్



ప్రముఖ గాయకుడు సోనూ నిగమ్ (చిక్కుల్లో పడ్డారు. ఇటీవల బెంగుళూర్‌లో జరిగిన ఓ ప్రదర్శనలో పలహల్గామ్ ఘటనపై అనుచితంగా నోరు పారేసుకున్నాడు. దీంతో ఇప్పుడు అతనిపై అంతా మండిపడుతున్నారు. అక్కడ ఓ అభిమాని తనతో దురుసుగా ప్రవర్తించాడని ఆయన వెల్లడించారు.

సోనూ నిగమ్ వేదికపై పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో సహనం కోల్పోయిన సోనూ పాటలు పాడడం ఆపేసి కన్నడ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. పహల్గాం విషాదాన్ని ప్రస్తావించారు. 'పహల్గాంలో ఏం జరిగిందో దానికి ఇదే కారణం. కచ్చితంగా ఇదే.. ఇప్పుడు మీరు ఏం చేశారో అలాంటి కారణంగా ఆ దాడి జరిగింది. డిమాండ్ చేసే ముందు కనీసం మీ ముందు ఎవరున్నారో చూడండి' అని ఘాటు-గా స్పందించారు. సోనూ భాషను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినప్పటికీ కొందరి మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో ఆయన భాషా విద్వేషాన్ని రెచ్చగొట్టారని కన్నడ ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సింగర్‌పై కొంతమంది ఆడియన్స్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు- సమాచారం.

# శ్రీలీలకు మరో లక్కీ ఛాన్స్



ఒక్కప్పుడు ఐటమ్ సాంగ్స్ కోసం సెపరేట్ గా కొంత మంది హాట్ బ్యూటీలు ఉండే వారు. లేదంటే సెపరేట్‌గా కొంత మోడల్స్ అని ఐటెం గర్ల్స్ అని విదేశాల నుంచి తెల్ల తోలు బ్యూటీలని దింపే వారు. ఎందుకంటే హీరోయిన్‌లు ఇలాంటి పాటలు చేయడానికి నిరకరించేవారు. కానీ ప్రజంట్ స్టార్ హీరోయిన్స్ మాత్రం ఐటెం సాంగ్స్ చేసేందుకు ఏ మాత్రం వెనకాడడం లేదు. క్రేజ్‌కి క్రేజ్, రెమ్యునరేషన్‌కి రెమ్యునరేషన్ వస్తుండడంతో అసలు వదులుకోవడం లేదు. ఇందులో భాగంగా తాజాగా టాలీవుడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల.. మరో స్టార్ హీరోతో ఐటెం సాంగ్ చేసే ఛాన్స్ దక్కిందట. మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఇందులో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఇందులో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నాడట బుచ్చిబాబు. దీని కోసం రామ్ చరణ్ సరసన శ్రీ లీల స్టెప్పులు చేయబోతోందట. ఈ ఫుల్ ఎనర్జిటిక్ మాస్ సాంగ్‌తో థియేటర్ దద్దరిల్లేలా చేయనుందట శ్రీలీల. ఈ వార్తల్లో ఎంత వరకు నిజం ఉందో తేలినప్పటికీ ప్రజంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.


# ప్రేమలో పడ్డ జానులిరి, దిలీప్ దేవ్‌గన్



ప్రముఖ ఫోక్ డ్యాన్సర్ జానులిరి గురించి ఈ నడుమ ఓ విషయం బాగా వైరల్ అవుతోంది. యూట్యూబర్, ఫోక్ సింగర్ అయిన దిలీప్ దేవ్ గన్ తో ప్రేమలో ఉందని.. త్వరలోనే వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నా రంటూ వార్తలు వచ్చాయి. కొన్ని రకాల ట్రోల్స్, మీమ్స్ కూడా వచ్చాయి. దీంతో జానులిరి తీవ్ర ఆవేదనతో వీడియో చేసింది. తనపై ట్రోల్స్ తట్టుకోలేకపోతున్నానని.. చనిపోవాలని ఉందంటూ వీడియోలో ఏడ్చేసింది. ఆ వీడియో సంచలనం రేపుతున్న క్రమంలోనే.. దిలీప్ దేవ్ గన్ వీడియో రిలీజ్ చేశాడు. 'మీరందరూ అనుకున్నట్టు- నేను, జానులిరి పెళ్లి చేసుకోబోతున్నాం. రీసెంట్ గా నేను పెట్టిన పోస్టులో ఉన్నది జానులిరినే' అంటూ తెలిపాడు దిలీప్. మేం ఎలాంటి తప్పు చేయలేదు. మనస్ఫూర్తిగా కలిసి ఉండాలని నిర్ణయించుకున్నాం. అందుకే పెళ్లి చేసుకోబోతున్నాం. త్వరలోనే మా పెళ్లి జరుగుతుంది. మా ఇంట్లో ఒప్పుకున్నారు. వాళ్ల ఇంట్లో కూడా ఒప్పుకున్నారు. మీరు మమ్మల్ని ఎంత ట్రోల్స్, మీమ్స్ చేసినా తట్టుకునే శక్తి మాకు ఉంది. మీ అందరి సపోర్ట్ మాకు ఉంటు-ందని కోరుకుంటున్నాను' అంటూ చెప్పుకొచ్చాడు దిలీప్. ఇంకేముంది ఈ వీడియో క్షణాల్లోనే వైరల్ అయిపోతోంది. ఫోక్ ఇండస్ట్రీలో జానులిరి ఎంత ఫేమస్సో.. దిలీప్ కూడా అంతే ఫేమస్. డ్యాన్సర్ గా జానులిరి, సింగర్ గా దిలీప్ చాలా ఫేమస్. దిలీప్ ఛానెల్ లో జానులిరి కొన్ని ఫోక్ సాంగ్స్ కూడా చేసింది. అప్పటి నుంచే వీరిద్దరి మధ్య పరిచయం పెరిగి ప్రేమగా మారిందని తెలుస్తోంది. రీసెంట్ గా దిలీప్ ఓ సంచలన పోస్టు పెట్టాడు. అతను ఓ అమ్మాయితో క్లోజ్ గా ఉన్న పిక్ పోస్టు చేశాడు. కానీ అందులో ఆమె ముఖం కనిపించలేదు. అయితే ఆమె జానులిరినే అని అందరూ కనిపెట్టేశారు. అప్పటి నుంచే ఈ రూమర్లు ఎక్కువయ్యాయి. మొత్తానికి వీరిద్దరూ ఒక్కటి అవుతుండటం పెద్ద సంచలనమే రేపుతోంది.

# ప్యారడైజ్ షూటింగ్ ప్రారంభం

## నాని లేకుండానే చిన్ననాటి ఘటనలపై షూట్




నాని హీరోగా నటించిన హిట్ థర్డ్ కేస్ అద్భుతమైన వసూళ్లు సాధిస్తూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. మొదటి రోజు 43 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించిన ఈ చిత్రం, రెండో రోజు 29 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్లు- ప్రచారం జరుగుతోంది. ఆ సంగతి పక్కన పెడితే, ది ప్యారడైజ్ షూటింగ్ నుంచి ప్రారంభమైంది. అయితే, ఇంకా హిట్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉండడంతో నాని షూట్‌లో పాల్గొనడం లేదు. ఈ నేపథ్యంలోనే నాని చిన్ననాటి ఎపిసోడ్ షూట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నాని అమెరికా ప్రమోషన్స్ కోసం వెళ్లారు. ఆయన అమెరికా నుంచి తిరిగి వచ్చి కొంత రెస్ట్ తీసుకోబోతున్నాడు. ఆ తర్వాత నాని కూడా ఈ షూట్‌లో జాయిన్ కాబోతున్నాడని, 18 నుంచి జరగబోయే షూట్‌లో పాల్గొనబోతున్నట్లు- తెలుస్తోంది. ఇక ముందుగా టాకీ పార్ట్ కొంత షూట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు ఉన్నాయి. రిలీజ్ చేసిన గ్లింప్స్‌తోనే ఒక్కసారిగా ఈ సినిమా మీద అన్ని వర్గాల్లో చర్చ మొదలైంది. సికిందరాబాద్ ప్యారడైజ్ ప్రాంతం నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్లు- ప్రచారం జరుగుతోంది. ఒక రకంగా రియల్ ఇన్సిడెంట్స్‌ని బేస్ చేసుకుని కథ రాసుకున్నట్లు- కూడా ప్రచారం జరుగుతోంది, కానీ దీనికి సంబంధించిన అధికారిక క్లారిటీ- ఇంకా లేదు. ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాను సహనిర్మాణం చేసేందుకు సరిగమ సంస్థ కూడా రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు.